

# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 14 అక్టోబర్ |2023 | పేజీలు:7


## పోలీసుల వాహానాల తనిఖీలు

**తిరుమలగిరి అక్టోబర్ 13 మనం న్యూస్ః** ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో డబ్బు, మధ్యం సరఫరాకాకుండా మండల కేంద్రంలోని సూర్యాపేట, జనగాం, జాతీయరహదారిపై పోలీసులు శుక్రవారం వాహానాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సె ప్రసాద్ మాట్లాడుతూ..... ఎన్నికల కోడ్ నిబంధన ఉన్నందున ఎవ్వరు కూడా రూ. 50 వేలకు మించి డబ్బును తీసుకెళ్లకూడదని, మధ్యాన్ని సరఫరా చేయకూడదని, ప్రతి ఒక్కరు డబ్బులకు సంబంధించిన దసీదు పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. లేకుంటే ఆ నగదును సీజ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



**వాహానాలను పరిశీలిస్తున్న పోలీసులు**

# బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం తథ్యం

- ప్రజలంతా గులాబీ పార్టీ వైపే మొగ్గు
- సంక్షేమ పథకాలలో దేశానికే తెలంగాణ తలమానికం
- ఆ పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశంలో మంత్రి



**నాయకులతో మాట్లాడిన అనతంరం రజిని కుటుంబ సభ్యులకు పరామర్శిస్తున్న మంత్రి**

**సూర్యాపేట అక్టోబర్ 13 మనం ప్రతినిధిః** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించి మూడవసారి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తథ్యమని రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండల పరిధిలోని పలు గ్రామాలలోని బూతులవారిగా పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... 9 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన ప్రగతి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సిఎం కేసిఆర్ తక్కువ సమయంలోనే ఊహించని అభివృద్ధిని చేసి దేశంలోనే నెం 1 రాష్ట్రంగా తెలంగాణాను ముందుంజలో ఉంచారని అన్నారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో చేయ్యని అభివృద్ధి కేసిఆర్ ప్రభుత్వం వల్ల సాధ్యమైందని, ఒక్కో గ్రామానికి బిఆర్ఎస్ హయంలో కోట్లాది రూపాయాల నిధులు వచ్చాయని గుర్తు చేశారు. రైతుల కోసం కేసిఆర్ ప్రవేశ పెట్టిన రైతుబీమా, బంధు, 24 గం. విద్యుత్‌తో అన్నదాత కళ్లల్లో ఆనందాన్ని నింపారని, ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫి చేయడం జరిగిందని, పట్టణాలకు తీసిపోని విధంగా పల్లెలను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. 2014కు ముందు పాలన గురించి ప్రజలకు బిఆర్ఎస్ శ్రేణులు **మిగతా 2లో...**

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ప్రణాళిక బద్ధంగా నిర్వర్తించాలి

- జిల్లా కలెక్టర్ జెండగే హనుమంతు కొండిబా

**భువనగిరి, అక్టోబర్ 13 (మనం న్యూస్):** ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ప్రణాళికాబద్ధంగా విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ జెండగే హనుమంతు కొండిబా ఎన్నికల నోడల్ అధికారులకు సూచించారు. శుక్రవారంనాడు జిల్లాకు నూతన కలెక్టరుగా నియమితులైన ఆయన కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల నోడల్ ఆఫీసర్లతో సమావేశమై వారి విధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలను పాటిస్తూ బాధ్యతగా విధులను నిర్వర్తించాలని, సి-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, సువిధ ద్వారా వచ్చే అనుమతులను మొదట వచ్చిన వారికి మొదట పద్ధతిలో మంజూరు చేయాలని, పారదర్శకంగా బాధ్యతలను నిర్వహించాలని సూచించారు. ఈ



సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, అడిషనల్ డీసీపీ రవికుమార్, ఏసీపీలు వెంకటరెడ్డి, శివరామిరెడ్డి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు చేసిన జిల్లా యస్.పి కె.అపూర్వరావు

- ఎన్నికల నేపథ్యంలో మర్రిగూడ మండల పరిధిలోని తిరుగండ్ల పల్లి జంక్షన్ వద్ద తనిఖీలు
- ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి అధికారులకు,సిబ్బందికి సూచన.
- డబ్బు, మద్యం తరలించకుండా చెక్ పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు
- 50వేలకు మించి డబ్బులు తీసుకెళ్తే ఆధారాలుచూపించాలి





**మనం న్యూస్ నాంపల్లి:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎన్నికలు సజావుగా జరుగుటకు జిల్లా పోలీస్ జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు చేపడుతున్నయని, ఓటర్లను ప్రభావితం చేసే మధ్యం,డబ్బు సరఫరా కాకుండా నిరంతరం నిఘా పెడుతూ డైనమిక్ చెకింగ్ నిర్వహిస్తున్నామని జిల్లా యస్.పి గారు తెలిపారు. ముఖ్యమైన జంక్షన్లు చెక్ పోస్టుల వద్ద ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ వాహనా తనిఖీలు క్షుణ్ణంగా చేయాలని అధికారులకు సిబ్బందిని ఆదేశించారు. అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల వద్ద 24/7 నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఎన్నికల కోడ్ నేపథ్యంలో 50 వేల రూపాయలు కంటే ఎక్కువ నగదు, విలువైన బంగారం,వెండి లాంటి వస్తువులకు సంబంధిత సరియైన పత్రాలను వెంట తీసుకొని రాగలరు పేర్కొన్నారు. అనంతరం మర్రిగూడ పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలు తదితర అంశాలను అడిగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి పోలింగ్ కేంద్రానికి సందర్శించి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్.పి గారి వెంట నాంపల్లి సీఐ నవీన్ కుమార్ యస్. ఐ రంగా రెడ్డి పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- భారీ సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలు
- కాంగ్రెస్ ప్రభుత్వంలో 500 కే గ్యాస్ సిలిండర్ గృహిణిలకు 2500 రూపాయలు
- భువనగిరి కాంగ్రెస్ లో ఎలాంటి విభేదాలు లేవు
- త్వరలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డితో ఇంటింటా ప్రచారం

**భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 13,(మనం న్యూస్):-** తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్‌ప్రభుత్వమేనని యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దీమా వ్యక్తం చేయడం జరిగింది, మున్సిపల్ పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మండల పట్టణ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత సమావేశానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి



భువనగిరి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఎన్నికలు ఇంకా కొద్దిరోజుల సమయం ఉండడం వలన ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికులు వలె పని **మిగతా 2లో...**

## పేట జిల్లా ఎస్పీగా బికె రాహుల్ హెగ్డే

**సూర్యాపేట అక్టోబర్ 13 మనం ప్రతినిధిః** సూర్యాపేట జిల్లా నూతన సూపరిండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్పీ) గా 2014 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన బికె రాహుల్ హెగ్డే శుక్రవారం నియమింపబడ్డారు. ఇక్కడ ఎస్పీగా విధులునిర్వహించిన రాజేంద్ర ప్రసాద్ ఎన్నికల నేపథ్యంలో బదిలీ కావడం జరిగింది. ఆయన స్థానంలో రాహుల్ హెగ్డే నియమితులయ్యారు.



## యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్‌గా జండగే హనుమంతు కొండిబా

**భువనగిరి, అక్టోబర్ 13 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా జెండగే హనుమంతు కొండిబా శుక్రవారం సాయంత్రం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న నూతన జిల్లా పాలనాధికారికి అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, అడిషనల్ డీసీపీ రవికుమార్, ఏసీపీలు వెంకటరెడ్డి, శివరామిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు కలెక్టర్ కు పూల బొకేలు అందించి స్వాగతం పలికారు.




# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్పీ: అపూర్వరావు

**చింతపల్లి అక్టోబర్ 13(మనం న్యూస్):** నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అపూర్వరావు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో నల్లగొండ జిల్లా మర్రిగుడ పోలీస్ స్టేషన్ సమీపంలో వాహనాలను క్షేత్రస్థాయిలో శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రహదారిపై వెళ్లే వాహనాలను క్షుణంగా పరిశీలించి తనిఖీ చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రహదారిపై వెళ్లే ప్రతి ఒక్కరు కోడ్ నేపథ్యంలో రూ.50000



మించి డబ్బులు తీసుకెళ్లిన ఎడల వారిపై చట్టపరమైన కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. వాహనదారులందరూ నియమ నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. అక్రమంగా ఎవరైనా డబ్బులు, మద్యం రవాణా చేసిన వారిపై కేసు నమోదు చేసి సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఆమె వెంట మర్రిగూడ, నాంపల్లి ఎస్సైలు హెడ్ కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# భానుడి భగభగ



- మండుతున్న ఎండలు
- 40 డిగ్రీలకు చేరువలో పగటి ఉష్ణోగ్రతలు
- ఉక్కిరి బిక్కిరి అవుతున్న జనం
- ఎండలకు తోడు.... ఉబ్బరింతతో

ఇబ్బందులు

**నల్గొండ అక్టోబర్ 13 (మనం న్యూస్)** ప్రస్తుతం ఎన్నికల వేడితో రాజకీయ వాతావరణమే కాకుండా, వాతావరణం కూడా వేడెక్కింది. ప్రస్తుత చలికాలం లోనూ ఎండాకాల ఎండలు ఉన్నట్లుఅనిపిస్తుంది. ఉదయం 6గంటలకు ఎండ వెళ్తూ ఉన్నది. సాయంత్రం వరకు ఎండలు దంచి కొడుతున్నాయి. వాతావరణంలో వేడి కూడా అధికంగా ఉన్నది. ఈనెల 10వ తేదీన నల్గొండలో 37 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత, 11వ తేదీన 36 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత, 12వ తేదీన 38 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదయింది. ఏప్రిల్ మొదటి వారంలో నమోదు అయ్యే ఉష్ణోగ్రతలు ప్రస్తుతం నమోదు అయినాయి. ప్రస్తుతం ఉండాల్సిన ఉష్ణోగ్రతల కంటే ఐదు ఆరు డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగానే ఉంటున్నాయి. నాలుగైదు రోజుల నుండి రికార్డు అవుతున్న ఉష్ణోగ్రతలు చూస్తే ప్రస్తుతం ఎండాకాలం ఉందా అని అనిపిస్తున్నది.

**ఎండలకు తోడు ఉష్ణోగ్రత అధికంగా ఉంది**

ఎండలకు తోడు ఉష్ణోగ్రత అధికంగా ఉండడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతునారు. ఏసీలు, కూలర్లు వేసుకుని నిద్రపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వచ్చే రెండు మూడు రోజులు కూడా పగడిపూట ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల పైనే ఉంటుందని వాతావరణం నిపుణులు అంటున్నారు. నైరుతి రుతుపవనాల తిరోగమన వల్ల వచ్చే ఐదు రోజుల్లో పొడి వాతావరణాన్ని ఉంటుందని, ఒకటి రెండు చోట్ల తేలికపాటి నుండి ఓ మోసారు వర్షాలు పడే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. రాత్రిపూట కూడా ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల వరకు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

## బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం తథ్యం

(మొదటి పేజి తరువాయి)

ఎన్నికల ప్రచారంలో వివరించాలని తెలిపారు. రాబోయే 46రోజుల్లో అన్ని విభేదాలను పక్కన పెట్టి గులాబి పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రవీందర్‌రెడ్డి, జడ్పీటిసి జీడి బిక్షం, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ నాయుడు, సర్పంచ్‌లు, ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

**పాల్వాయి రజినిని పరామర్శించిన మంత్రి**

బిజెపి నాయకురాలు పాల్వాయి రజిని కూమారి కూతురు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఉప్పల ఆనంద్, రాజా, చలపతిరావు, ఆయూబ్‌ఖాన్, శ్రీరాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

(మొదటి పేజి తరువాయి)

చేయాలని, అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజలు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నారని ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఏ పథకాలు అమల్లోకి వస్తాయని పూర్తిగా అవగాహన కల్పించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు, భువనగిరి కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం పని పనిచేస్తారు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి త్వరలో ప్రతి ఒక్క సభకు పాల్గొని విజయం విజయవంతం చేస్తారని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి,టీపీపీసీ డెలిగెట్ తంగళ్లపల్లి రవి కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పాక మల్లేష్ ,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి , సింగిల్ విండో వైస్ ఛైర్మెన్ సామ మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్, ఆర్జీవి జిల్లా అధ్యక్షులు గునిగంటి రమేష్ ,9 వ వార్డు కౌన్సిలర్ భోగ భానుమతి విష్ణు, 10వార్డు కౌన్సిలర్ మోట రజిత రాజు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికల, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కుడికాల సృజన,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జినుకల కుమార్, యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గ్యార సందీప్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ చేరాల సుధీర్, రుద్ర చందు యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీత సుధాకర్, గునిగంటి వెంకటేష్, కుక్క కుమార్, కీర్తి సంజీవ, జినుకల జయసూర్య, సూరపల్లి రాము,అంకం సాయి, పో పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెంట నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 15న కేంద్ర మంత్రి రాక



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**తిరుమలగిరి అక్టోబర్ 13 మనం న్యూస్:** ఈనెల 15న తుంగతుర్తి నియోజకవర్గ బిజెపి బూత్ కమిటీ అధ్యక్ష సమావేశానికి కేంద్ర ఐటి శాఖ మంత్రి రాజీవ్ రానున్నారని ఎస్సీ నియోజకవర్గ ఇంచార్జ్ దీలిప్ కూమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జిల్లా ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తుంగతుర్తి నియోజకవర్గంలో రాబోయే ఎన్నికలలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య, నాయకులు రవికూమార్, వెంకన్న, సాయిబాబా, దీన్‌దయాళ్, మహేందర్, సోమన్న, స్వామి, హన్మంత్, సాగర్, శంకర్, సంజీవరెడ్డీ, రమేష్, చిరంజీవి, సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీతాల కోసం ప్రభుత్వ ఆస్తుల అమ్మకం: సంకినేని

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 13 మనం న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగుల జీతాల కోసం ప్రభుత్వ భూములను విక్రయించే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. శుక్రవారం వివిధ పార్టీల నుండి కేసారం, తాళ్లకాంపాడు, కాసరబాద గ్రామాల కార్యకర్తలు బిజెపి కండువ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యి తొమ్మిదేళ్లు గడిచిన ఇళ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించలేకపోయారని, కేసారంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపుకు 9 ఏండ్లు మంత్రిగా పనిచేసిన జగదీష్‌రెడ్డి ఇక్కడి పేదలకు నిర్మించిన ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వలనే అసమర్ధుడన్నారు. కేసిఆర్ లక్ష రూపాయాల రుణమాఫీ అమలు చేసేలోపే అసలు తీసుకకున్న నగదుకు వ డ్డీనే ఎక్కువైందని పేర్కొన్నారు. సూర్యాపేటలో భాజాపాను గెలిపిస్తే ప్రధాని మంత్రి



పార్టీ కండువ కప్పి ఆహ్వానిస్తున్న దృశ్యం

ఆవాస్ యోజన పథకం ద్వారా ఇళ్లులేని నిరుపేదలందరికి ఇండ్లను నిర్మించి ఇచ్చే బాధ్యతతనేదనని హామి ఇచ్చారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను కల్పించడం ప్రధాని మోడీ తీసుకున్న చారిత్రక నిర్ణయమని కొనియాడారు. పార్టీలో చేరినవారిలో చిత్తలూరి రాములు, ముత్తయ్య, సతీష్, వెంకటేశ్, నాయకులు కర్నాటి కిషన్, శశిధర్‌రెడ్డి, బోర రమేష్, వెంకన్న, వీరేంద్ర, శివాజీ, నరేష్, సైదులు, జానీ గౌడ్, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి




మృతుడి కుటుంబ సభ్యులకు చెక్ అందజేస్తున్న దృశ్యం

**పెన్‌పహాడ్ అక్టోబర్ 13 మనం న్యూస్:** ఖాతదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న పోచంపల్లి బ్యాంక్ ఖాతదారులందరికి రూ. లక్ష ప్రమాద బీమ సౌకర్యం కల్పించడం ఎంతో ఉపయోగకరమైందని, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన మెండు సైదిరెడ్డి విద్యుత్ తీగలు తగిలి మృతి చెందగా మృతుని తల్లి జయమ్మకు రూ. లక్ష ప్రమాదబీమా చెక్కును బ్యాంక్ సిబ్బంది అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ కిషన్ మాట్లాడుతూ...... కష్టమర్లకు పోచంపల్లి బ్యాంక్ అందిస్తున్న సేవలకుగాను జాతీయ స్థాయిలో ఉత్తమ బ్యాంకుగా అవార్డును పొందడం జరిగిందని తెలిపారు. తమ బ్యాంక్ డిపాజిట్ దారులకు అత్యధిక వడ్డీని చెల్లిస్తున్నట్లు, వ్యవసాయ చేతివృత్తులు, వ్యాపారస్తులకు అతితక్కువ వడ్డీకే అవరాల మేర రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది క్రాంతి, మల్లికార్జున్, కవిత, శృతి, సైదులు, నీరజ్, ఇందుకూమార్, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 13 మనం న్యూస్:** ప్రభుత్వ ఉత్తర్వులను బేఖతరు చేస్తు శుక్రవారం తథాతంగా పాఠశాలను నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... విద్యార్థుల తల్లదండ్రుల నుండి వేల రూపాయాల ఫీజులు వసూలు చేస్తు ధనార్జనే ధ్యేయంగా పాఠశాలలు నడుపుతున్నారని, వీటిపై తక్షణమే చర్యలు తీసుకోవాల న్నారు. ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు సెలవులను శుక్రవారం నుండి ప్రకటించిన శ్రీ చైతన్య పాఠశాల మాత్రం సెలవులను ఇవ్వకుండా విద్యార్థులకు పాఠాలు చెబుతుందన్నారు. పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు శ్రీకాంత్, నిక్షిత్, సంతోష్, జీవన్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 13 మనం న్యూస్:** ఈ నెల 15వ తేదిన పట్టణంలోని కిరాణమర్చంట్ అసోసియేషన్ భవనంలో అండర్ 11, 15 ఉమ్మడి నల్లగొండ జిల్లా ఒపెన్ చెస్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్, కార్యదర్శి సతీష్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చదరంగం ఆటల పట్ల పిల్లలలో సృజనాత్మక శక్తి పెరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆటపై ఆసక్తి ఉన్నవారు 934753343, 8555008996 నెంబర్‌ను సంప్రదించాలని, ఇందులో గెలుపొందిన వారికి నగదు బహుమతులు, షీల్డ్, సర్టిఫికెట్లను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో పాటుగా నేడు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఉచిత చెస్ శిక్షణను కింగ్స్ చెస్ అకాడమీ ఇవ్వనున్నట్లు తెలిపారు.

# విద్యతోపాటు క్రీడలు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయి

**తుంగతుర్తి అక్టోబర్ 13 మనం న్యూస్:** విద్యతోపాటు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వానికి ఎంతో దోహద పడతాయని, గురుకుల పాఠశాల సోసైటి అడిషన్ కార్యదర్శి హన్మంత్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరుగుతున్న 9వ జోనల్, స్పోర్ట్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అథితిగా



విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... క్రీడల్లో పాల్గోని ప్రతిభను కనబర్చాలని, క్రీడలు ఎప్పుడు స్నేహపూర్వక వాతవరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. చదువులోని వత్తిడిని అధిగమించడానికి క్రీడలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బీమ్ సింగ్ నాయక్, ప్రిన్సిపాల్ శ్యామలత, యాకయ్య, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ఛత్రపతి శివాజీ యూత్ నూతన కమిటీ




**తిరుమలగిరి, అక్టోబర్13(మనం న్యూస్):** మండలంలోని తాటిపాముల గ్రామంలో ఛత్రపతి శివాజీ యూత్‌ను శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేశారు. యూత్ వ్యవస్థాపక యూత్ అధ్యక్షులు బీసు శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా అంకెర్ల రాజు, కార్యదర్శిగా కారుపోతుల నరేష్, ప్రధాన కార్యదర్శిగా మేకపోతుల ఉదయ్, కోశాధికారిగా రేగుల మనోజ్, సంయుక్త కోశాధికారి యామగాని సందీప్, సలహాదారునిగా అంబటి సోమశేఖర్, క్రీడాధికారిగా శివరాత్రి నవీన్, సాంస్కృతిక ఇంఛార్జి నక్క మహేష్‌లను సభ్యులను ఏక్రగీవంగా ఎన్నుకున్నారు.

## ఎలక్షన్ కోడ్ తనిఖీల్లో రూ. 10.40వేలు పట్టివేత

**నాగారం, అక్టోబర్13(మనం న్యూస్):** నాగారం మండలంలోని నాగారం క్రాస్‌రోడ్డులో పోలీసుల తనిఖీల్లో భాగంగా శుక్రవారం రూ. 10.40వేలు పట్టుకున్నట్లు ఎస్ఐ ఎర్ర సైదులుగౌడ్, ఫ్లైంగ్ స్కాడ్ మద్దెల ముత్తయ్యలు అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సూర్యాపేట-జనగాం జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తుండగా అదే సమయంలో నాగారం ఎక్స్‌రోడ్డు సమీపంలో డి. కొత్తపల్లి ఆవాసం బీమ్లాతండాకు చెందిన ఇద్దరు మహిళలు మాలోతు కాంతమ్మ, మాలోతు కౌసల్యలు వ్యాండ్ బ్యాగ్‌లలో నగదు తీసుకెళ్తున్నట్లు గుర్తించి వారి బ్యాగ్‌లను తనిఖీ చేయగా రూ. 9లక్షల 90వేలు, అలాగే పేరబోయినగూడెం గ్రామానికి చెందిన పేరాబోయిన విజయ వద్ద రూ. 53500/- పట్లుకున్నట్లు తెలిపారు. , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలు రూ.90000 పట్టివేత



**చింతపల్లి అక్టోబర్ 13 (మనం న్యూస్):** సాగర్ హైదరాబాద్ రాష్ట్ర ప్రధాన రహదారిపై పోలీసుల విస్తృత తనిఖీల్లో శుక్రవారం నగదు స్వాధీనం చేసుకున్నారు. చింతపల్లి ఎస్సై సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో చింతపల్లి మండలం గోడకొండ్ల రిజర్వాయర్ చెక్పోస్ట్ సమీపంలో వాహనాలను విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మాడ్గుల గ్రామానికి చెందిన ఎరుకల వెంకటయ్య రూ.90000 డబ్బులను ఎలాంటి ఆధారాలు లేకుండా రవాణా చేస్తున్నారు. ఈ మేరకు అతని దగ్గర డబ్బులను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ చంద్రారెడ్డి, తులసి రామ్, స్వరూప్ సింగ్, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు పాటించాలి



తనిఖీలు చేస్తున్న అధికారులు

**నడిగూడెం, అక్టోబర్13(మనం న్యూస్):** ప్రతి ఒక్కరు ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని ఎస్ఐ ఎం. ఏడుకొండలు అన్నారు. శుక్రవారం తమ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం అన్ని గ్రామాలలో నిఘా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎలాంటి పత్రాలు లేకుండా రూ. 50వేలకు మించి నగదు తీసుకెళ్తే నగదు స్వాధీనం చేసుకుంటామని ఎస్ఐ ఏడుకొండలు తెలిపారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రతి ఒక్క వెహికల్‌ని తనిఖీ చేస్తామని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో ఎర్రయ్య, ఏఎస్ఐ జగన్, పోలీస్ సిబ్బంది ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాముహిక ఫైలేరియా రక్త నమోనా సేకరణ

**తిరుమలగిరి, అక్టోబర్13(మనం న్యూస్):** తిరుమలగిరి మున్సిపాలిటి పరిధిలోని జంగాల కాలని, సుందరయ్యనగర్‌లలో వైద్య సిబ్బంది శుక్రవారం ఫైలేరియా రక్త పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధి క్యూలెక్స్ దోమ కాటు వలన వ్యాధి బారిన పడతారని చెప్పారు. దోమ కుట్టడం వలన ఈ వ్యాధి బారిన పడతారని చెప్పారు. దోమ కుట్టడం వలన ఈ వ్యాధి చూపుతుందని ఎక్కువగా రాత్రి పూటనే దోమ కుడుతుందని తెలిపారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే స్థానిక ఆరోగ్యకేంద్రంలో ఉచితంగా వైద్యం


రక్త నమోదన సేకరిస్తున్న వైద్య సిబ్బంది

చేయించుకొని మందులతో వ్యాధిని అదుపు పెట్టుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో మాలోతు బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకు మారి, ల్యాబ్ టెక్నిషియన్ ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## తిమ్మాపురం మహిళా మండలి సంఘ భవనాన్ని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి


ధర్నా నిర్వహిస్తున్న మహిళలు

**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్13(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో మహిళా మండలి సంఘ భవనాన్ని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మహిళలు కోరారు. ఈసందర్భంగా మహిళలు అర్వపల్లి పోలీస్‌స్టేషన్, ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయంలో మహిళలు వినతిపత్రాలు అందజేశారు. ఆనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో 50సంవత్సరాల నుంచి రెండున్నర గుంటలలో మహిళా సంఘ భవనాన్ని నిర్మించడం జరిగిందని ఈభవనంలో మహిళలకు సంబంధించి విషయాలను మీటింగ్‌లను సమావేశం నిర్వహించారు. ఈమద్యకాలంలో కాస్త శిధిలావస్థకు చేరడంతో ఆభవనాన్ని గ్రామానికి చెందిన కొంత మంది కూల్చివేసి చదును చేశారు. అట్టి భూమిని అక్రమించి ఇతరులు వాడుకునే ప్రయత్నం చేస్తున్నారని అధికారులు పోలీసులు వెంటనే తగు చర్యలు తీసుకొని స్థలాన్ని మహిళా సంఘానికే ఉండే విధంగా చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఆనంతరం గ్రామంలో కూల్చివేసిన స్థలం వద్ద పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మీలా చంద్రకళ, మాజీ సర్పంచ్ కందు అనితాదేవి, జీడి మల్లమ్మ, ఇందిరమ్మ, శ్రీరాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాట్‌ను పరిశీలించిన కమీషనర్



**తిరుమలగిరి అక్టోబర్ 13 మనం న్యూస్:** పట్టణంలోని బతుకమ్మ ఘాట్ ప్రాంతాన్ని శుక్రవారం కమీషనర్ దండు శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలు ఎంతో నిష్టగా బతుకమ్మ ఆటలాడే ప్రాంతంలో ఏలాంటి అసౌకర్యం కలుగకుండా వీధి దీపాలు, వేడుకల స్థలంలో భూమిని చదును చేసే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

## గురువమ్మ మృతి బాధాకరం: బొల్లం మల్లయ్య



**నడిగుడెం అక్టోబర్ 13 మనం న్యూస్:** మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఆర్ఎంపి వైద్యుడు గున్న వీరబాబు తల్లి గురువమ్మ మృతి చెందడంతో శుక్రవారం స్థానిక శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా గురువమ్మ మృతి ఎంతో బాధకరమని, మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బడ్డెటి చంద్రయ్య, ఉపేందర్, సుధాకర్, శ్రీను, జలీల్‌అమోద్, శ్రీను, గంగరాజు, వీరబాబు, సతీష్, శివకృష్ణ, అప్పరావు, సైదులు, వెంకటేశం, జానీమియా, ఉదయ్, వీరేషం, రవి, తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే గాదరికి హ్యాట్రిక్ విజయం



**తుంగతుర్తి అక్టోబర్ 13 మనం న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్‌కు మూడవసారి గెలుపొంది హ్యాట్రిక్ విజయాన్ని సాధిస్తారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తలతో మాట్లాడుతూ.....ఈ నెల 15న మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాలులో జరిగే బూత్ ఇంచార్జ్‌ల సమావేశానికి కార్యకర్తలు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా ఈ నెల 29న ముఖ్యమంత్రి కేసిఆర్ పాల్గోనే బహిరంగ సభకు ప్రతి బూతు నుండి 200 మందికి తగ్గకుండా తరలివెళ్లాలని, పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో బిఆర్ఎస్‌పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఆ పార్టీ నాయకులు రాములుగౌడ్, శ్రీశైలంయాదవ్, శ్రీనివాస్, దుర్గయ్య, వెంకటనారాయణగౌడ్, వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గోన్నారు.

## ఎంఆర్పీఎస్ మండల కన్వీనర్గా ఇటీకాల చిరంజీవి

**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్13(మనం న్యూస్):** ఎంఆర్పీఎస్ మండల కన్వీనర్‌గా జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన ఇటీకాల చిరంజీవి మండల కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైరు. తన ఎన్నికకు సహకరించిన ఎంఆర్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధా సంఘాల సూర్యాపేట జిల్లా ఇంఛార్జి తూరుగంటి అంజన్నమాదిగ, తుంగతుర్తి నియోజకవర్గ పాల్వాయి ఇంఛార్జి బాలయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.



## బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**మునుగోడు అక్టోబర్ 13(మనం న్యూస్)** మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక గార్డెన్ సత్య ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజున రావి గూడెం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో ఎమ్మెల్యే కూసుకుంట్లా ప్రభాకర్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రతి ఒక్క కార్యకర్త బూత్ కమిటీలు వేయాలని సైనికుడిలా పని చేయాలని ప్రజలకు ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి తెలపాలని అని అన్నారు బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్ణాటి స్వామి యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి, ఎంపీటీసీ పోలగొని సైదులు గౌడ్, వార్డు మెంబర్లు రెడ్డిమల్ల రామ్ శంకర్, ఉడుత శ్రీశైలం, సంపంగి నరసింహ, కో ఆప్షన్ మెంబర్ గుర్రం కృష్ణ, కొమ్ము మల్లేష్, ఉడుత గణేష్, ఉడుత వెంకన్న, గుర్రం జానీ, గుర్రం వెంకన్న, సత్తయ్య గుర్రం బిక్షం, గుర్రం యాదగిరి, బొల్లు పెద్ద శ్రీను, బొల్లు సునీల్, మాడుగుల వెంకన్న, బొల్లు చిన్న శీను, దోటి యాదయ్య, ఉడుత సత్తయ్య, కొల్పుల మల్లయ్య, సంపంగి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## బిజిఆర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో బాధితునికి 15,000 రూపాయల ఆర్థిక సహాయం



**నకిరేకల్, అక్టోబర్ 13, (మనం న్యూస్):** నకిరేకల్ మండలం మర్రూర్ గ్రామానికి చెందిన, నిరుపేద కుటుంబానికి చెందిన చిలుకూరి పవన్ అనారోగ్యంతో బాధపడుతుండగా, కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం 15,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, అన్ని విధాలా కుటుంబానికి అండగా వుంటానని భరోసానిచ్చిన బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు. ఈకార్యక్రమంలో భీమనపల్లి సతీష్ గౌడ్, పుట్ట భాస్కర్ ,జానయ్య, భీమనపల్లి సైదులు, నాగేష్ ,యాదయ్య, సంగం చింటూ, నర్సింగ్ ఉపేందర్ ,శివాజీ, నక్కల నాగరాజ్ ,మహేష్, పబ్బతి మహేష్, నర్సింగ్ మహేష్, %ఎ%. గణేష్ ,పుట్ట కృష్ణ ,సైదులు, నాగార్జున ,శ్రీధర్, మురళి,గోపి, దూదిమెట్ల మహేష్, కుషల్, పుట్ట సైదులు,నర్సింగ్ సైదులు, మహేష్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు టికెట్ కాంగ్రేస్ నుండి చల్లమళ్ళ కృష్ణారెడ్డి కే దక్కుతుంది

**-మండల యూత్ కాంగ్రేస్ నాయకులు దామెర జీవన్**



**మర్రిగూడ, అక్టోబర్ 13(మనం న్యూస్):** మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుండి చలమల్ల కృష్ణారెడ్డి కే టికెట్ దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఎవరు ఆందోళన చెందొద్దని యూత్ కాంగ్రెస్ నాయకులు దామెర జీవన్ మర్రిగూడ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పొత్తులో భాగంగా మునుగోడు టికెట్ కమ్యూనిస్ట్ లకు ఇస్తున్నారనే ఊహగానాలను ఎవ్వరు నమ్మొద్దని పార్టీ హైకామాండ్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లమళ్ళ కృష్ణారెడ్డి కే టికెట్ ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ని మునుగోడు లో భారీ మెజారిటీ తో గెలిపించి కృష్ణారెడ్డి అసెంబ్లీ కి పంపాలన్నారు. తెలంగాణ లో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యమే అని అన్నారు.

# అవినీతిని అంతం చేస్తా డాక్టర్ అంజి యాదవ్

- నియోజకవర్గంలో యువత పాత్ర ఎంతో అవసరం
- జరగబోయే సాధారణ ఎన్నికలలో అధికార పక్షానికి ప్రతిపక్షానికి యువత బుద్ధి చెప్పాలి
- అంజన్న యువ సమ్మేళనంలో పోటెత్తిన యువత




**కోదాడ,అక్టోబర్ 13మనం న్యూస్:** కోదాడ నియోజకవర్గంలో యువత పాత్ర ఎంతో అవసరం జరగబోయే సాధన ఎన్నికలలో అధికార పక్షానికి ప్రతిపక్షానికి యువత బుద్ధి చెప్పాలి నియోజకవర్గంలో అవినీతిని అంతం చేస్తా అని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో డాక్టర్ అంజన్న యువ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ అంజి యాదవ్ పాల్గొని యువత సమస్యలను తెలుసుకొని మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపుగా డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులు 16 వేల వరకు ఉన్నారని వారిని ప్రభుత్వం నోటిఫికేషన్ల రూపంలో మోసం చేస్తుందని,యువతకు ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని,నియోజకవర్గంలో అవినీతి రాజ్యం ఏలుతుందని అన్నారు. రాబోయే ఎన్నికలలో అధికార, ప్రతిపక్ష పార్టీలను ఓడించడానికి యువకులు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికార,ప్రతిపక్ష పార్టీలను నిలదీయడానికి యువకులు సిద్ధంగా ఉన్నారని,కోదాడ రాజకీయ వ్యవస్థలో నూతన మార్పుకు యువత శ్రీకారం చుట్టాలని,అవినీతిని అంతమొతించడంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. అనంతరం పలువురు యువకులు మాట్లాడుతూ వారి సమస్యల గూర్చి ప్రస్తావిస్తూ కోదాడ అభివృద్ధి అనేది యువకుడు, విద్యావంతుడు,తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు డాక్టర్ అంజి యాదవ్ ద్వారానే సాధ్యమని మా యొక్క మద్దతు పూర్తిస్థాయిలో అంజి యాదవ్ కే ఉంటుందని,యువకులు అంజన్నని గెలిపించడంలో ప్రతి ఒక్కరు సైనికులా పనిచేస్తామని,రాజకీయాలలో ధన ప్రభావానికి అడ్డుకట్ట వేసి నీతివంతమైన రాజకీయ వ్యవస్థకు తెర తీస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశినేని,గంధం సైదులు,బానోవత్ టాకూర్,చింతకుంట్ల సతీష్, నలమాద హరీష్,లక్ష్మణ్ యాదవ్,సురేందర్ చారి, కతిమాల వెంకన్న,తోకల మహేష్,మొక్క రమేష్,నియోజకవర్గంలో యువకులు,నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జిఆర్ఆర్ ఫౌండేషన్ పండ్ల పంపిణీ కార్యక్రమం




**నాగార్జునసాగర్ అక్టోబర్ 13 మనం న్యూస్:** నాగార్జునసాగర్ నందు కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి నందు జి ఆర్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డంపల్లి రవీందర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని ఫౌండేషన్ డైరెక్టర్ సతీష్ కుమార్ 13వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో స్థానిక కౌన్సిలర్ల తో కలిసి కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గడ్డంపల్లి రవీందర్ రెడ్డి ప్రజలకు సహాయ సహకారాలు పేద ప్రజలకు ఎల్లప్పుడూ అందిస్తూ ప్రజలలో ఒకరిగా నిలుస్తూ వారి ఫౌండేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేయడంలో సఫలీకృతం అవుతున్నారని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు రోగులు పాల్గొన్నారు.

## డిఏవి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**నాగార్జునసాగర్ అక్టోబర్ 13 మనం న్యూస్** డి ఏ వి హై స్కూల్, నాగార్జునసాగర్, నందు బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ జెన్కో సి ఈ.వి .మంగేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సం స్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. బతుకమ్మ అంటే ప్రకృతి పండుగ అని ప్రకృతిలో లభించే రంగు రంగు పువ్వులను సేకరించి గౌరిదేవిని పూజిస్తూ తెలంగాణలో మహిలలు గొప్పగా చే సు కునే పండుగ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రూపుల వారీగా బతుకమ్మ నృత్య పోటీలనునిర్వహించారు బతుకమ్మ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని టీఎస్ జెన్కో సిఈవి.మంగేష్ కుమార్ అభినందించారు . తదనంతరం రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి పిల్లలు, పెద్దలు అందరూ బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆనందంగా ఆడీ పాడారు. ఈ కార్యక్రమం లో యస్.ఈ బి.రఘురాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి బల్తజార్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫ్యాషన్ హౌస్ నూతన వస్త్రాలయం ప్రారంభం




**చింతపల్లి అక్టోబర్ 13(మనం న్యూస్):** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన శివశంకర్ వారి కుమారులు వెంకటేశ్వరనగర(మాల్) లో ఏర్పాటుచేసిన ఫ్యాషన్ హౌస్ షాపింగ్ మహల్ ను మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గురువారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో యువకులు స్వయం ఉపాధి తో రాణించినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం నిర్వాహకులు రంగారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నానక్ నగర్ సర్పంచ్ దంతుక పెద్దయ్య, తక్కలపల్లి సర్పంచ్ సంతోష రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాస్కు నరసింహ, సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, వ్యవసాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడ కంటి శేఖర్, అమృత్ సాగర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మజారర్ అలీ బెగ్ పాషా, కొత్తపల్లి ఉప సర్పంచ్ కావలి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఓట్లు తొలగించిన బిఎల్ఓపై చర్యలు తీసుకోవాలి

- బీజే వై ఎం జిల్లా కోశాధికారి పానాగంటి మహేష్ గౌడ్‌లి

**మనం న్యూస్ నాంపల్లి**

నాంపల్లి మండలం నేమిళ్ళగూడం గ్రామనికి చెందిన సుమారు 10 మంది వారు బతుకుదెవరు కోసం వివిధ ప్రాంతాలలో జీవనం కొనసాగిస్తునారు భర్త ఓటు ఉంచి భార్య ఓటమి తొలగించిన బిఎల్ఓ అదేవిధంగా ఇలాగే చాలామంది ఓట్లను తొలగించడం సరైన పద్ధతి కాదు అదేవిధంగా నూతనంగా పెళ్లిలైన ఆధార కార్డు చేంజ్ కాకముందుకే వాళ్ళ అనుమతి లేకుండా ఓట్లు తొలగించడం ఏంటి అని అన్నారు రాష్ట్ర ఎన్నికల హెల్ప్ లైన్ 1950 కి కాల్ చేసి సమాచారం తెలుసుకోగా నూతనంగా ఎవరైనా పెళ్లి అయితే వారి అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని వారు సూచించారు అలాగే వారికి డబల్ ఓటు ఉన్నట్లయితే తీసేయొచ్చు అని చెప్పారు అంతేకానీ డబల్ ఓట్లు లేనట్లయితే తీసేసే అధికారం ఏ ఒక్కరికి లేదని వారు చెప్పారు కావురా తొలగించిన వారికి రేపు జరగబోయే సాధారణ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా తక్షణమే తొలగించిన ఓట్లను ఓటర్ జాబితాలో చేర్చి దీనికి కారకులైన బి ఎల్ ఓ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# అసెంబ్లీ ఎన్నికల కోసం టిడిపి శ్రేణులు సిద్ధంగా ఉండాలి

● టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య యాదవ్



**చండూరు అక్టోబర్ 13(మనం న్యూస్)** రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు టీడీపీ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. మునుగోడు నియోజకవర్గం చండూరు టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. అసెంబ్లీ ఎన్నికలు తాజా రాజకీయాల పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ టీడీపీ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజల గుండెలో ఉన్నాయని అన్నారు. టిడిపి హయాంలోనే పేదలు బడుగు బహిన వర్గాలు ఆర్థిక రాజకీయ సామాజిక చైతన్యం వచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణ లో టీడీపీ కొంత వెనుకపడటం తో బీసీ లకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు అండ టీడీపీ జెండా అని పార్టీనీ నిలబెట్టడం కోసం అందరూ భాగస్వాములు చేయాలన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై నిరసనలు ధర్నాలు చేయవద్దన్న మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలకు బీఆర్ఎస్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎండి షరీఫ్. కార్యనిర్వహ కార్యదర్శి గుమ్మడి గోవర్ధన్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు ఎర్రజెల్ల లింగయ్య. ఏర్పుల సుదర్శన్. దోమల వెంకటయ్య. మొగుదాల పార్వతమ్మ. నెట్టు శ్రీకాంత్. గంట అంజయ్య.మారగొని అశోక్ గౌడ్. నాయకులుపగడాల లింగయ్య.కొలను వేణుగోపాల్ రెడ్డి.ముద్దం శ్రీనివాస్.పుప్పల యాదయ్య. అవ్వారి సుబ్బారావు. మంగి మహేష్. ఎండి పాషా.మారగొని పాపయ్య. తోకల యాదయ్య. పొడపంగి సైదులు. బొడ బిక్షం.కందకట్ల మురళి. తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు బిజెపి కార్యక్రమం



**మాడుగులపల్లి అక్టోబర్ 13(మనం న్యూస్)** మాడుగులపల్లి మండలంలో గడపగడపకు బిజెపి కార్యక్రమం ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా ప్రతి గడపగడపకు తిరుగుతూ కేంద్రంలో కానీ రాష్ట్రంలో కానీ డబల్ ఇంజన్ సర్కారు వస్తేనేదేశ అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో రాక్షస kcr పోవాలని రామరాజ్యం రావాలని ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవస్థలు నడవాలనిఅటువంటి పాలన కావాలని కోరారు దేశంలో మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లు పెట్టిన ఏకైక ప్రభుత్వం బిజెపి పని నరేంద్ర మోడీ గారు నాయకత్వం వహించే మహిళల కోసం ఈ చట్టం చేసినట్టు వివరించారు అంతేకాకుండా పేదలకు ఇండ్లు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పీఎం కిసాన్ సుకన్య సమృద్ధి యోజన బేటి బచావో బేటి పడావో ఫసల్ బీమా యోజన పేదలకు అంత్యోదయ యువజన గ్రామాలలో ప్రధానమంత్రి సడక్ యోజన వంటి పథకాలపై అవగాహన కల్పించారు అందుకోసమే బిజెపికి ఓటు వేయాలని తాను బిజెపి పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బో మ్మకంటి నరసింహా గారు మండల ప్రధాన కార్యదర్శిలు ఇటికాల జాన్ రెడ్డి గొడుగుంట్ల శ్రీనివాస్ జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి గడ్డం వెంకటరెడ్డి శక్తి కేంద్రం ఇన్చార్జిమరి నాగరాజు సోషల్ మీడియా కన్వీనర్ దారమళ్ళ నాగరాజు మహిళా మోర్చా అధ్యక్షురాలు జక్క ఇంద్ర చెరువుపల్లి దాచారం భూత అధ్యక్షులు వీరబోయిన సైదులు నల్లబోతు సైదులు మాడుగులపల్లి బూతు అధ్యక్షులు చెనుముల శ్రీనివాసరెడ్డి గారు మండల పార్టీ నాయకులు దాసరి యాదగిరి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భూకుంభకోణంపై విచారణ జరిపించి చర్యలుతీసుకోవాలి

● కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా



**నల్గొండ అక్టోబర్ 13 (మనం న్యూస్)** పట్టణంలోని ప్రభుత్వ భూమి అయిన గొల్లగూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 370,371లలో క్రమబద్ధీకరణ జీఓ పేరుతో తప్పుడు రికార్డులతో భూమిని కాజేసిన కొందరు వ్యక్తులతో పాటు వారికి తప్పుడు రికార్డును సష్టించి ఇచ్చిన మున్సిపల్, రెవెన్యూ అధికారులపై విచారణ జరిపించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ నల్లగొండ జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ ఆద్వర్యంలో జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ ఆర్వి కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. భూ కుంభకోణానికి భ్యాధ్యులైన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని క్రమబద్దీకరణను వెంటనే రద్దు చేసి నిరుపేద జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్ కర్ణణ్ జాయింట్ కలెక్టర్‌ను విచారణ జరిపించి నివేదికను ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు కోటగిరి దైవాధీనం, గార్లపాటి కష్ణారెడ్డి, ఫయిమోద్దిన్, జయశంకర్, అంజయ్య, మహేందర్‌రెడ్డి, కట్ట సుధాకర్, భాస్కర్, వెల్లమళ్ల రమేష్‌బాబు, దోటి శ్రీనివాస్, నాగరాజుతో, ఎండి మక్సూద్, బజరంగ్ ప్రసాద్, ఎండి సయ్యద్,స్వామి పలువురు జర్నలిస్టులు, కెమరామెన్‌లు , ఫోటోగ్రాఫర్‌లు ఉన్నారు.

# తెలంగాణలో కుటుంబ పాలన పోవాలంటే బిజెపి ప్రభుత్వం రావాలి

● ఆంధ్రప్రదేశ్ మాజీ బిజెపి అధ్యక్షులు సోమ వీర్రాజు



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 13(మనం న్యూస్):-** తెలంగాణలో రాక్షస నియంతృత పాలన నడుస్తుందని తెలంగాణలో రామరాజ్యం రావాలి అంటే వెంటనే బిజెపి ప్రభుత్వం గెలిపించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు సోమ వీర్రాజు పిలుపునివ్వడం జరిగింది, మున్సిపల్ కేంద్రంలోని కర్నాటి ధనంజయ ఫంక్షన్ హాల్లో జరిగిన బిజెపి ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సోమ వీర్రాజు మాట్లాడుతూ తెలంగాణలో కచ్చితంగా బిజెపి ప్రభుత్వం అమలు అవుతుందని ప్రతి ఒక్కరూ కార్యకర్త పార్టీ కోసం ప్రతిష్టంగా పనిచేయాలని అందుకు కార్యకర్తలకు దిశా నిర్దేశంతో ముందుకు సాగాలని పిలుపునివ్వడం జరిగింది, తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల నిధులు మంజూరు చేస్తుందని ఆ నిధులను కెసిఆర్ ప్రభుత్వం పక్కదారులను పట్టిస్తుందని ప్రజలు ఇకనైనా మేల్కోకపోతే తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం కలుగుతుందని పేర్కొన్నారు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ రావు,జిల్లా ఇంచార్జ్ శ్రీకాంత్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ధనుంజయ,పాశం భాస్కర్,రాష్ట్ర చేనేత సెల్ కన్వీనర్ శివకుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల నర్సింగ్ రావు,జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ,అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ,దోర్నాల సత్యం, మేకల చొక్కారెడ్డి, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బండిరాల సుశీల,జిల్లా అధికార ప్రతినిధి కొంతం శంకర్ గౌడ్,బిజెపి నాయకులు గూడూరు నరోత్తం రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కేసారం కృష్ణారెడ్డి,ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్ రచ్చ సత్యనారాయణ,పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శేఖర్,వల్లందాస్ మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి పల్లెకాడి బసవయ్య, మరియు మండల కార్యవర్గం పట్టణ కార్యవర్గం, శక్తి కేంద్రం ఇన్చార్జిలు, భూత అధ్యక్షులు, ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

● పటేల్ గూడెం గ్రామం నుండి బీర్ల ఐలయ్య సమక్షంలో భారీగా చేరికలు



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 13 (మనం న్యూస్)** కాంగ్రెస్ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని అందువల్లే బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి నాయకులు కార్యకర్తలు చేరుతున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్టలోని బీర్ల ఐలయ్య నిలయంలో ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామం నుండి సుమారు 80 మంది బిఆరెస్ పార్టీ కి చెందిన వారు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడుతుందని అన్నారు కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ సారి ఆలేరు బీర్ల ఐలయ్యను ఎమ్మెల్యే గా గెలిపించుకుంటామని తెలిపారు. నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరినమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్‌ఘాతంతో ఎద్దు మృతి



**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 13 (మనం న్యూస్):** యాదాద్రి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం మొరిపిరాల గ్రామంలోని యాస రాజిరెడ్డి తండ్రి నర్సిరెడ్డి కులం రెడ్డి, నివాసం చినగూడెం కోడె సుమారు రూ. 80,000 విలువ గల కోడె సాయంత్రం సమయంలో మేసుకుంటు పోయి కరెంట్ ట్రాన్స్ పారం తగిలి కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించింది. ఈ విషయమై పంచనామా నిర్వహించి ఉన్నతాధికారుల నివేధించడం జరిగింది.

# భువనగిరిలో కారుకు ఓటమి ఖాయం

● జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర రాజు



**వలిగొండ, అక్టోబర్ 13 (మనం న్యూస్):** భువనగిరిలో కారుకు ఓటమి ఖాయమని భువనగిరి ఖిల్లా పై కాషాయ జెండా రెపరెపలాడుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు, జాతీయ కార్యవర్గ సభ్యుడు సోమ వీర్రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు నాగేల్లి సుధాకర్ గౌడ్ అధ్యక్షుడు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పదేళ్లలో సీఎం కేసీఆర్ అసమర్థ, అవినీతి పాలన పట్ల ప్రజలు విసుగు చెందారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నీళ్ల పేరుతో నిధులను వెనకేసుకున్న కేసీఆర్, ఉద్యోగాల భర్తీ చేయకుండా తన కుటుంబ సభ్యులకు మాత్రంరాజకీయ ఉద్యోగాలు ఇప్పించుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉందన్నారు. భువనగిరిలో కాషాయ జెండా ఎగరడానికి ప్రతి ఒక్కరు కంకణ బద్దులై పని చేయాలని అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి నియోజక వర్గంలో గెలవడానికి ప్రతి ఒక్క కార్యకర్త ఇంటి ఇంటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం పతకాలు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఎన్నిక



**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 13 (మనం న్యూస్):** పోతిరెడ్డిపల్లి గ్రామంలో బీఆరెస్ గ్రామ శాఖ ఎన్నిక అధ్యక్షులుగా నాగుల యాదగిరి యాదవ్, సెక్రెటరీగా మక్తాల నర్సయ్యగౌడ్, ఉపాధ్యక్షులుగా కోల రమేష్‌గౌడ్, కడకంచి బీరయ్య, కార్యదర్శిగా కోల గణేష్ గౌడ్, కోశాధికారిగా మక్తాల స్వామి గౌడ్, సహాయ కార్యదర్శులుగా జక్కు స్కైలాబ్ రెడ్డి, ఎల్లబోయిన గోపాల్ ముదిరాజ్, ప్రచార కార్యదర్శులుగా అన్నెబోయిన కుమార్, ఇంద్రాల భగవంతు, కోశాధికారిగా మక్తాల స్వామి గౌడ్, కార్యవర్గ సభ్యులు గా గనిగాని ముత్యం గౌడ్, జక్కు సంపత్ రెడ్డి, కన్నెబోయిన రాజు యాదవ్, ఎల్లబోయిన నగేష్ ముదిరాజ్ మక్తాల శ్రీశైలం గౌడ్ ఎనుత్తుల జహంగీర్ వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆరెస్ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్, వార్డు సభ్యులు ఇంద్రాల రాజయ్య, మండల నాయకులు ఎర్ర వెంకట్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు నాగుల జనార్ధన్ యాదవ్, మెట్టు మల్లారెడ్డి, నాగుల యాదమల్లు యాదవ్, మక్తాల రమేష్ గౌడ్ , కన్నెబోయిన వెంకన్న కోల మల్లేష్, మక్తాల నర్సయ్య, మక్తాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



**భువనగిరి, అక్టోబర్ 13 (మనం న్యూస్):** భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో గత మూడు రోజుల క్రితం అనారోగ్యం తో కొసన స్వామి యాదవ్ మృతి చెందారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బంది పడతారని శ్రీ కృష్ణ యాదవ సంఘం అండగా నిలిచి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి శ్రీ కృష్ణ యాదవ సంఘం తరుపున 20,000 వేల రూపాయలు ఆర్థిగా సాయంగా శుక్రవారం అందజేశారు. వారి కుటుంబానికి శ్రీ కృష్ణ యాదవ సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుంది అని జిల్లా అధ్యక్షులు పుట్ట విరేష్ యాదవ్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకట్ స్వామి యాదవ్, శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్ యాదవ్, మేకల బాలకృష్ణ యాదవ్, భువనగిరి మండల అధ్యక్షులు చుక్కల శంకర్ యాదవ్, ఆలేర్ మండల అధ్యక్షులు రజబోయిన కొండల్ యాదవ్, తుర్కపల్లి మండల అధ్యక్షులు సీత రాజు యాదవ్, బీబీనగర్ మండల అధ్యక్షులు గండు బసవయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బతక్క అశోక్ యాదవ్, యూత్ మండల అధ్యక్షులు రసాల లింగ స్వామి యాదవ్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం శరత్ యాదవ్, మండల సంయుక్త కార్యదర్శి బినబోయిన నరేష్ యాదవ్, తెలుజురి రాజశేఖర్ యాదవ్, మకోల్ శివ యాదవ్, బీబీనగర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బయోమెట్రిక్ పద్ధతి ద్వారా ధాన్యం కొనుగోలు

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు




**భువనగిరి, అక్టోబర్ 13 (మనం న్యూస్):** బయోమెట్రిక్ పద్ధతి ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఇందుకోసం గ్రామాలలో రైతులకు తెలిసేలా విస్తృత ప్రచారం చేపట్టాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు ఐకెపి, మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వానాకాలం ఖరీఫ్ 2023 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై ఎపిఎంలు, ట్యాబ్ ఆపరేటర్లకు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు, మార్కెటింగ్ రీసోర్స్ పర్సన్లకు, ఐకెపి సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టరు రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణపై వివరించారు. కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగులు, తూకం, తేమ యంత్రాలు, టెంట్లు, విద్యుత్, మంచినీటి సౌకర్యం, ట్యాబ్ ఎంట్రీకి కావలసిన ఇంటర్నెట్, తదితర వసతులు ఏర్పరచుకున్న తర్వాతనే కేంద్రాలను ప్రారంభించాలని, ముఖ్యంగా హమాలీలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గతంలో ఓటీపి ప్రక్రియ ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ముఖ్యంగా ఈసారి రైతుల నుండి బయోమెట్రిక్ పద్ధతి ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేయడం జరుగుతుందని, బయోమెట్రిక్ పద్ధతి గురించి రైతులకు తెలిసేలా గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. కొనుగోళ్లు పూర్తి కాగానే ట్యాబ్ ఎంట్రీ చేసి సకాలంలో రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీరియల్ ప్రకారం రైతుల నుండి కొనుగోలు చేయాలని, వ్యవసాయ అధికారుల సహకారంతో ధాన్యం నాణ్యతపై రైతులకు అవగాహన కలిగించాలని సూచించారు. ప్రతి రోజూ బయోమెట్రిక్, డేటా కలెక్షన్, రైతుల ఖాతాలలో ఎంత డబ్బు జమ అయిన వివరాలతో కూడిన డైలీ రిపోర్టు సకాలంలో పంపాలని, కొనుగోళ్ల ప్రక్రియపై తరచూ టెలికాన్ఫరెన్సు నిర్వహిస్తామని, ఐకెపి, మార్కెటింగ్, వ్యవసాయ అధికారుల సమన్వయంతో కొనుగోళ్ల ప్రక్రియను సాఫీగా విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, అడిషనల్ డిఆర్డిఎ జోజప్ప, డిపిఎం. సునీల్, రవాణా శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ అభివృద్ధి పట్ల అజ్ఞానంతో కూడిన విమర్శలను మానుకోవాలి

- బిఆర్ ఎస్ జిల్లా నాయకులూ కూరెళ్ల పరమేష్

**మనం మోత్కూర్**



మోత్కూర్ అభివృద్ధి పట్ల ఎటువంటి అవగాహన లేకుం డా చవకబారు, పసలేని విమర్శలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే నాయకులం అయిపోతామనే అపోహలను వీడాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కూరెళ్ల పరమేష్ అన్నారు శు క్రవారం విలేకరులతో మాట్లాడు తూ అధికారంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ నిధుల గోల్మాల్ విషయం అందరికి తెలిసన విషయమేనని తెలియనివి ఇంకా ఎన్నో చేసిన కాంగ్రెస్ పార్టీ వాళ్ళు అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే జనాలు నవ్వుతున్న రని మోత్కూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కి బి ఆర్ ఎస్ పార్టీ చిత్తశుద్ధి తో పని చేస్తుందని అన్నారు ఎంతటి అభివృద్ధి అయినా రాత్రికి రాత్రే జరుగదని విమర్శించే ముందు ఆలోచించాలి అని అన్నారుమోత్కూర్ మెయిన్ రోడ్ ఇ ఝ ్ ౨ డ ు న ్ పరిస్థితులలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి తాత్కాలితంగా బి.టీ రోడ్ వేస్తున్నారని ,త్వరలో పూర్తి స్థాయిలో సి.సి రోడ్ వేస్తారని సి.సి వేసేటప్పుడు మాస్టర్ ప్లాన్ ప్రకారమే ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ తోనే రోడ్ వేస్తారని. ఏదోజరుగుతుంది అని ప్రజలను దయచేసి భయ పెట్టకండి అని కోరారు మినీ ట్యాంకుబండ్ విషయం లో కూడా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని పాత కట్టను కొంచం వెడెల్పు చేసి అది గట్టి పడాలని కొంత కాలం ఆగితే రోడ్ వేస్తలేరని టెంట్ వేసుకొని మరీ ధర్నాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.మీ అజ్ఞానపు ఒత్తిడి ని భరించలేక కాంట్రాక్టర్ తొందరగా రోడ్ వేస్తే అది ఈ రోజు ఒక ఒక దగ్గర కొద్దిగా దసికింది . ఈ దసకటానికి కారణం ఎవరు కాంగ్రెస్ పార్టే కదా అని ప్రశ్నించారు ప్రతీ సారి ఇసుక విషయం లో బదనాం చేస్తున్నరు , బట్ట కాల్చి మీదేస్తున్నరు . ఇసుక అనేది గవర్నమెంట్ పాలసీ ఈ గవర్నమెంట్ మాత్రమే కాదు ఇంతకు ముందు ఉన్న గవర్నమెంట్ కూడా దాదాపు ఇదే పాలసీ ని అనుసరించింది. మా చిన్నతనం లోనే తిరుమలగిరి రూట్ లో చాల ఇసుక లారీ లు నడిచేవి తాటిపాముల ఏరులో ఇసుక లారీ లు నింపడానికి మా బంధువులు కూలికి వెళ్లేవారు. అయితే ఇప్పుడే ఏదో కొత్తగా ఇసుక లారీలు నడుస్తు న్నయ్ దానికి కారణం ప్రజాప్రతినిధులే అని బదనాం చేయడం బాధాకరం అని వాపోయారు. ఇకనైనా బదనాం చేసే విమర్శలను మానుకోవాలని లేకుంటే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## రాజయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**భువనగిరి, అక్టోబర్ 13 (మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు కొలుపుల నాగరాజు తండ్రి కొలుపుల పెద్ద రాజయ్య శుక్రవారం మరణించడం తో విషయం తెలుసుకున్న భువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి రాజయ్య పార్థివదేహానికి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చుతూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, పట్టణ నాయకులు ఏవి కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ట్రస్మ జిల్లా నూతన బాడీ ఎన్నిక

### జిల్లా అధ్యక్షునిగా రామ్మోహన్ ఎన్నిక




**నల్గొండ అక్టోబర్ 13 (మన న్యూస్ )** ట్రస్మా నల్లగొండ జిల్లా జనరల్ బాడీ సమావేశం స్థానిక చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎం .రామ్మోహన్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ట్రస్మా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . జిల్లా అధ్యక్షులుగా ముక్కముల రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా గాదె రవీందర్ రెడ్డి, కోశాధికారిగా నక్కమోని రాములు ఎన్నుకోవడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలల సమస్యల పట్ల చిత్తశుద్ధి పనిచేసి, వారి సమస్యల పరిష్కారం కొరకు. కృషి చేస్తామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని వ్యవహర్తలు తమను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు కొలనుపాక రవికుమార్ , నాగరాజు , పల్లె వినయ్ కుమార్ , బండారు ప్రసాద్ , నన్నూరి రాంరెడ్డి, వంగాల నిరంజన్ రెడ్డి, అలుగుబెల్లి శ్యాంసుందర్ రెడ్డి, నాగేందర్, జానారెడ్డి , రమేష్ రెడ్డి, ఫయాజ్ జిల్లాలోని పాఠశాలల వ్యవహర్తలు పాల్గొన్నారు.

నల్లగొండ
www.manamnews.com
epaper.manamnews.com
శనివారం నల్లగొండ
14/10/2023
Follow :
@Manam news
మనం 7

# గిరిజన గురుకుల బాలికల స్కూల్లో విచారణ..!







**మిర్యాలగూడ అక్టోబర్ 13 (మనం న్యూస్) :**నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణ కాలనీలో గల గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఖాళీ సీట్ల భర్తీలో అక్రమాలపై వచ్చిన ఆరోపణలపై శుక్రవారం రాష్ట్ర గిరిజన గురుకుల అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి ఇక్కడి మ్యాథ్స్ టీచర్ పుష్ప సహకారం ద్వారా ప్రిన్సిపాల్ శారద స్టూడెంట్ పేరెంట్ నుంచి డబ్బులు డిమాండ్ చేశారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్ నాయక్, కుర్రా సైదా నాయక్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి నాయక్ రాష్ట్ర గిరిజన గురుకుల సెక్రటరీ నవీన్ నికోలస్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అడవిదేవులపల్లి మండలం బంగారి కుంట తండాకు చెందిన కరెంటోతు స్వామి తన కుమార్తె అక్షర ను తుంగతుర్తి స్కూల్ నుంచి ఇక్కడి గిరిజన గురుకుల బాలికల స్కూల్లో ఖాళీగా ఉన్న సీటును భర్తీ చేసే నిమిత్తం బదిలీకి అప్లికేషన్ పెట్టుకోగా ఆ స్టూడెంట్ పేరెంట్ నుంచి రూ. 33 వేలు డిమాండ్ చేసిన విషయమై కాల్ రికార్డుల ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు విద్యార్థి గిరిజన సంఘ నేతలు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర గిరిజన గురుకుల అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు ఇక్కడ గిరిజన గురుకుల బాలికల పాఠశాలకు చేరుకొని స్కూల్ ప్రిన్సిపాల్ తో పాటు టీచర్ పుష్ప పై వచ్చిన ఆరోపణలపై విచారణ సాగించారు. వివిధ కారణాలతో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ విషయంలో ఇంకా ఏమైనా అక్రమాలు జరిగాయ లేక ఇతర అంశాలను గుర్తించేందుకు రికార్డులు పరిశీలించినట్లు గిరిజన గురుకుల బాలికల పాఠశాల అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు తెలిపారు. సేకరించిన వివరాలను పై అధికారులకు రిపోర్టు చేస్తామని చెప్పారు. గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో సీట్ల భర్తీలో అక్రమాలకు పాల్పడిన స్కూల్ స్టాఫ్ పుష్ప, ప్రిన్సిపాల్ శారదను సస్పెండ్ చేయాలని అసిస్టెంట్ సెక్రటరీకి వినతి పత్రం అందజేసినట్లు ఎస్ ఎఫ్ ఐ నేతలు తెలిపారు.

## బీసీల రాష్ట్ర మహాసభను సక్సెస్ చేయాలి

- బీసీల హామీలను మేనిఫెస్టోలో పెట్టాలి..!
- అన్ని పొలిటికల్ పార్టీ లు బీసీలను సీఎం అభ్యర్థిగా ప్రకటించాలి..!
- బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్



**మిర్యాలగూడ అక్టోబర్ 13 (మనం న్యూస్) :** అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు ఇవ్వనున్న హామీలను మేనిఫెస్టోలో చేర్చడంతో పాటు బీసీలను సీఎం క్యాండెట్ గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘం జాతీయ నేత ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన హైదరాబాద్ కాచిగూడ మున్నూరు కాపు భవన్ లో చేపట్టనున్న బీసీల రాష్ట్ర మహాసభ ను సక్సెస్ చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సంఘం సభ్యుల మీటింగ్ లో ఆయన మాట్లాడారు. సుమారు 1200 మందికి పైగా వెనుకబడిన వర్గాల యువత ప్రాణ త్యాగంతో ఏర్పాటైన రాష్ట్రంలో బీసీలకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చకుండ ఓటు బ్యాంక్ గా వాడుతున్నారని మండి పడ్డారు. అధికార పార్టీ బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలను బీసీ బంధు ఇస్తమని చెప్పిన అధికార బీఆర్ఎస్ హామీలను అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. బీసీలకు లక్ష రుణాలను కొన్ని కులాల కే వర్తింప చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర జనాభాలో అధిక శాతమున్న బీసీలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తే ఆ పార్టీలకు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. బీసీలకు సముచిత స్థానం కల్పించే రాజకీయ పార్టీలకే తమ మద్దతు ఉంటుందని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో పోలగాని వెంకటేష్ గౌడ్, ఆర్లపూడి శ్రీనివాస్, రాయంచు నరసింహ, చిలకల మురళి, గంగాధర్, నరేష్ ఉన్నారు.

## ఆలేరు గడ్డపై మూడవసారి ఎగిరేది గులాబీ జెండానే



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 13 (మనం న్యూస్):** ఆలేరు గడ్డపై మూడోసారి ఎగిరేది గులాబి జెండానే, గెలుపు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దే అని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించారని, తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్ష నాయకులు అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని వాటిని తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ శ్రేణులు తిప్పి కొట్టాలని అన్నారు. రాష్ట్రంలో రైతుల 24 గంటల విద్యుత్, రైతు బీమా, రైతు బంధు, రైతు రుణమాఫీ, ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, హరితహారం, కేసీఆర్ కిట్, దళిత బంధు, బీసీ బందు, గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ అనేక సంక్షేమ పథకాలు అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఆలేరు ప్రజలు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని అధిక మెజార్టీతో మూడవసారి గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను కార్యకర్తలు, నాయకులు, సోషల్ మీడియా మిత్రులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

## ఎన్నికల సంబంధిత చట్టాలపై అవగాహన కలిగి వుండాలి

### జిల్లా యస్.పి కె.అపూర్వ రావు



**నల్గొండ అక్టోబర్ 13 (మన న్యూస్ )** ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో సురక్షితంగా ఓటు హక్కును వినియోగించుకు నేల రక్షణ కల్పించాలని యస్.పి కె అపూర్వరావు అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి ఎన్నికల నేరాల కింద వివిధ చట్టాలు నివారణ చర్యల పై అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. ఎన్నికల సంబంధిత చట్టాలు ఉల్లంఘించిన వారి పై అనుసరించాల్సిన చట్ట పరమైన నిబంధనల తెలియజేస్తూ, ప్రజా ప్రతినిదులు చట్టం, ఇండియన్ పీనల్ కోడ్,పోలీస్ ఆక్ట్, సి ఆర్ పి సి,ఇండియన్ ఆర్మ్స్ ఆక్ట్, యం.వి ఆక్ట్, ఎక్సైజ్ చట్టం, నగదు స్వాధీనం సమయంలో తీసుకోవలసిన ప్రివెంటివే మేజర్స్ పలు సెక్షన్స్ పై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ప్రజా వ్యవస్థను సమాజానికి భంగం కలిగించేటటువంటి వ్యవస్థీకృతమైన కార్యకలాపాలను పకడ్బందీగా నిరోధించాలని, అలాంటి చర్యలు జరగకుండా చూడాలని కోరారు. ఎన్నికల నేరాల ద్వారా జారీ చేయబడిన మోడల్ ప్రవర్తనా నియమావళి మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. ఎలక్షన్ కమిషన్ అధికారి ఆదేశాల మేరకు తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ కె.హనుమంత రావు,యస్.బి డి.యస్.పి సోమ్ నారాయణ్ సింగ్ నల్లగొండ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి, డి.సి.ఆర్బి డిఎస్పీ లక్ష్మి నారాయణ,సిఐలు, యస్.ఐ లు పాల్గొన్నారు.

## మోత్కూర్‌లో నేడు ఎంగిలి పువ్వు బతుకమ్మ పోటీలు

**మనం మోత్కూర్:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపమైన ఎంగిలి పువ్వు బతుకమ్మ పోటీలు నేడు ప్రజాభారతి సాహితీ సాంస్కృతిక సామాజిక సేవ సంస్థ మోత్కూర్ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు దేవినేని అరవిందరాయుడు కార్యదర్శి గుమ్మడవెల్లి వెంకన్న శుక్రవారం విలేఖర్లకు తెలిపారు ఈ సందర్భంగా మహిళామణులు మీ బతుకమ్మలను అందంగా అలంకరించుకొని పోటీలో పాల్గొనాలని కోరారు ప్రథమ బహుమతి కింద 10.000 రూపాయలు, ద్వితీయ బహుమతి 8,000 రూపాయలు,తృతీయ బహుమతి 6,000రూపాయలు 40. ప్రోత్సాహ బహుమతులు 1116/- అందించనున్నట్లు తెలిపారు

## ట్రస్మా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి శ్రీనివాస్..!



**మిర్యాలగూడ అక్టోబర్ 13 (మనం న్యూస్):**నల్గొండ జిల్లా కేంద్రంలో శుక్రవారం ట్రస్మా ఎన్నికలు నిర్వహించారు. కాగా నల్గొండ జిల్లా ట్రస్మా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా మిర్యాలగూడ డౌహిల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ పోలగాని సాయి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సంఘం నేతలు ప్రకటించారు. ట్రస్మా జిల్లా ప్రెసిడెంట్ రామ్మోహన్, జిల్లా జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, రాష్ట్ర నేత వంగాల నిరంజన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కుందూరు శ్యాం సుందర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ కందాల శ్రీనివాస చారి, ట్రస్మా నేతలు వరప్రసాద్, శ్రీకాంత్, ఓరుగంటి శ్యాం సుందర్, మహ్మద్ ఖాన్ ట్రస్మా సెక్రటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి శ్రీనివాస్ ను అభినందించారు.